అక్టోబర్ విప్లవ దినోత్సవం సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో పతాకావిష్కరణ కార్యక్రమం నోట్‌ను మీకు ప్రచురణార్థం పంపుతున్నాము. – జె.ప్రభాకర్

**వి శ్రీనివాసరావు, సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు**

అక్టోబర్ విప్లవ దినోత్సవం, భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తయిన సందర్భంగా పతాక ఆవిష్కరణలు కేంద్ర కమిటీ, రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయి. అక్టోబర్ విప్లవ దినోత్సవం ప్రపంచ చరిత్రను మార్చేసింది. పెట్టుబడిదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయాన్ని చూపించింది. కార్మికవర్గం పరిపాలన చేయవచ్చు, పేదవారు, వెనుకబడిన నిమ్న జాతుల ప్రజలు అధికారంలోకి రావొచ్చు, అటువంటి అధికారాన్ని చేసి చూపించి ఇదే ఉత్తమమైన పరిపాలన అని ప్రపంచానికి సోవియెట్ యూనియన్ నిరూపించింది. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే రవీంద్రనాథ్ ఠాగూర్, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్, భగత్‌సింగ్ వంటి అనేకులు సోషలిస్టు ఉద్యమం పట్ల ఆకర్షితులై, దీన్ని మనదేశంలో కూడా అవసరమని నాడు ప్రచారం చేశారు. వివేకానందుడి సోదరుడు వీరేంద్రనాథ్ దత్తు నాడు రైతాంగ ఉద్యమాల్లో పాల్గని సోషలిజం తప్ప మరో మార్గం లేదని చెప్పారు. అనేకమంది సోషలిస్టుభావం వైపు అత్యధికంగా ప్రభావితులయ్యారు. మనరాష్ట్రంలోనూ మొదటితరం నాయకులు కాంగ్రెస్, సోషలిస్టు పార్టీల్లో ఉంటూ సుందరయ్య, బసవపున్నయ్య, బిటి రణదేవి, నంబూద్రి, ఎకె గోపాలన్ వారి జీవితాలను నాడు కాంగ్రెస్‌తో ప్రారంభించి, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడి, వీటన్నింటికీ పరిష్కారం సోషలిస్టులోనే ఉంటుందని గ్రహించి, కమ్యూనిస్టుతోనే సాధ్యమని నాడు బీజాలు వేసి దేశమంతా పార్టీని విస్తరించిన ఘనత వారికి దక్కుతుంది. ఆ తర్వాత భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు, జమీందారి వ్యతిరేక పోరాటాలు, ముఖ్యంగా తెలంగాణ నిజాంలకు వ్యతిరేకంగా పోరాటంలో ఎర్రజెండా నలుదిశలా వ్యాపించింది. నిజాం నిరంకుశ పాలనను, జమీందారి వ్యవస్థలను కూలద్రోశాం. ఫ్యూడల్ ప్రభువుల పెత్తనానికి ఘోరీ కట్టాం, చివరికి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి ప్రజాస్వామ్య పరిపాలనను అధికారంలోకి తీసుకురావడంలో ఎర్రజెండా కీలకపాత్ర పోషించింది. దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యోద్యమానికి సంబంధంలేని వారు, త్యాగాలకు దూరంగా ఉన్నవారు, బ్రిటీషు వారికి ఊడిగం చేసిన, ఆరెస్సెస్‌కు సంబంధించిన బిజెపి అధికారంలోకి రావడం బాధాకరం. వారికి ఎటువంటి సాంప్రదాయాలు, భారతదేశ సంస్కృతి తెలియనివారు, కేవలం బ్రిటీషువారికి ఏజెంట్లుగా పనిచేశారు. ఆరెస్సెస్ వారు వేసుకునే వస్త్ర సాంప్రదాయం బ్రిటీషువారి నుండి అరువు తెచ్చుకున్నట్టు ఉంటుంది. వారికి దేశభక్తి ఉండదు, దేవుడంటే భయం ఉండదు, మతంపై విశ్వాసం ఉండదు, కేవలం మతాన్ని రాజకీయానికి, వ్యాపారాలకు ఉపయోగించుకుని అందలం ఎక్కాలని, లాభం పొందాలనే ఉద్దేశంతోనే దేశంతో చెలగాటమాడుతున్నారు. ఇటువంటి ఆరెస్సెస్, బిజెపిలను గద్దె దించితేనే స్వాతంత్ర్యానికి అర్థం ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాలంటే ఆనాటి అక్టోబర్ విప్లవ స్ఫూర్తితోనే భారత కమ్యూనిస్టు ఉద్యమ ఆరంభ కాలంలో సుందరయ్య వంటి నాయకులు చేసిన త్యాగాల స్ఫూర్తితో మరోసారి స్వాతంత్ర్యోద్యమానికి శంఖంపూరించి, ప్రజలను, కార్మికులను, రైతులను, కూలీలను, దళితులు, ఆదివాసీలు, మహిళలను ఐక్యపరిచే బాధ్యతను నవతరం స్వీకరించాలని, విద్యార్థులు, యువజనులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశభవిష్యత్తు సోషలిజంలోనే ఉందని, కమ్యూనిస్టు పార్టీ, ఎర్రజెండా మాత్రమే దీన్ని సాధిస్తుందని, ప్రజలకు నిరుద్యోగం, ఆకలి లేని, అసమానతలు లేని సమాజాన్ని సృష్టించుకోవడాన్ని సోవియెట్ యూనియన్ నిరూపించిందని, దాన్ని మన దేశంలో సాధించుకోవాడానికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞపూనాలని పిలుపునిచ్చారు.

**వై వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు**

కార్మికవర్గపార్టీగా పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు చేసి అనేక హక్కులను స్వాతంత్ర్యానికి ముందు తర్వాత సాధించుకున్నాం. ఇటువంటి హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఇటీవలే రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ కార్మిక హక్కులను, చట్టాలను కార్మికుల అభివృద్ధికి తోడ్పడే విధంగా కాకుండా, యాజమాన్యాలకు అనుకూలంగా కుదించారు. కార్మికుల ఓట్లు దండుకుని, అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులు, మల్టీనేషనల్ కంపెనీల కోసం బిజెపి పనిచేస్తోంది. అంతేకాకుండా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమాలు చేసేవారిపై, వారి ఐక్యతను ఛిన్నాభిన్నం చేసేందుకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను, అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు కులం, మతం పేర్లతో విద్వేషాలు రెచ్చగొట్టి కేంద్రం పబ్బం గడుపుకుంటోంది. ఉన్న హక్కులను కాపాడుకోవడం, నిలబెట్టుకోవడం, ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్న పరిస్థితి జమ్మూకాశ్మీర్ విభజనతో

రుజువైంది. మన రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేకహోదా, విభజన హామీలను అమలు చేయడంలో కేంద్రం చూపుతున్న వివక్షపై నికరంగా పోరాడింది వామపక్షాలు మాత్రమే. ప్రజలుకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా, వారికి అండగా నిలబడుతుంది కూడా వామపక్షాలే. బెంగాల్, త్రిపురలో తాత్కాలికంగా ఎన్ని ఇబ్బందులచ్చినా, ప్రజలకోసం వామపక్షాలు నిలబడుతున్నాయి. కార్మికులు, పేదల పక్షాలన నికరంగా పోరాడుతుంది వామపక్షాలే. అవకాశం ఉన్నంత వరకు పార్లమెంటు, అసెంబ్లీ, బయట ప్రజల పక్షాల పోరాటు జరుపుతుంది. గతంలో నాయకులు చేసిన త్యాగాలు, లక్షలాది కార్యకర్తలు చేసిన త్యాగాలను వృధా కానియ్యకుండా, ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిఒక్కరూ ఎర్రజెండా సాక్షిగా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు.

**దడాల సుబ్బారావు, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు**

మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడ్డాక చేసిన పోరాటాలు, త్యాగాలు ఈ దేశంలో ఏ పార్టీ చేయలేదు, చేయబోవు కూడా. కార్మికుల, కూలీల పక్షాల నిలబడి పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ. అనేక ఒడిదుడుకులు ఎదురైనా, ఎర్రజెండానే దేశాభివృద్ధికి ప్రత్యామ్నాయం అనేది భవిష్యత్తులో నిరూపించాలి. స్వాతంత్ర్యోద్యమంతో సంబంధంలేని, త్యాగాలు చేయని, దేశభక్తిలేని, ప్రజాస్వామ్యవిలువలు తెలియని పార్టీలు, వ్యక్తులు దేశాన్ని పాలించడం దురదృష్టకరం. అందుచేతనే ప్రజాతంత్రహక్కులను కాలరాస్తున్నారు. జాతులు, కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్నారు. కమ్యూనిస్టులు చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని మరింత ముందుకు తీసుకెళ్లాలి. వాడవాడలో శతవార్షికోత్సవాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి. గత వారసత్వాన్ని మరింత బలపర్చాలి.

**సిహెచ్ బాబూరావు, సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు**

ఆర్థికమాంద్యం పెట్టుబడిదారీ వైఫల్యాన్ని నిరూపించింది. ఇసుక కొరత రాష్ట్రాన్ని వేధిస్తోంది. సహజసంపదను సమాజానికి వినియోగించకుండా, దోపిడీ సాధనంగా వాడుతున్న పద్ధతి పెట్టుబడిదారుల నూతన ఆర్థిక సరళీకరణ విధాన ప్రమాదాన్ని తెలియజేస్తున్నాయి. అంతేగాకుండా దేశంలో మతోన్మాదం చెలరేగిపోతుంటే, దాన్ని ఎదుర్కొని లౌకికతత్వాన్ని కాపాడగలిగిన శక్తి కమ్యూనిస్టులకు తప్ప, భూర్జువా ప్రతిపక్షాలకు లేదు. కమ్యూనిస్టు ఉద్యమం బలపడడం చారిత్రాత్మక అవసరం. అందుకే అక్టోబర్ విప్లవ దినోత్సవం సందర్భంగా, కమ్యూనిస్టు ఉద్యమ శతవార్షిక దినోత్సవం సందర్భంగా రానున్న రోజుల్లో ప్రజాఉద్యమాలను మరింత పెంపొందిచి, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను సాధించడం, సిపిఎం పార్టీ స్వతంత్ర బలాన్ని పెంపొందిచడమే కర్తవ్యంగా భావించాలని పిలుపు.

కార్యక్రమంలో సిపిఎం నాయకులు డివి కృష్ణ, డి కాశీనాథ్, వ్యవసాయకార్మికసంఘం రాష్ట్రనాయకులు వి వెంకటేశ్వర్లు, కౌలురైతుసంఘం రాష్ట్ర నాయకులు పి జమలయ్య, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులుఉ అంద్ర మాల్యాద్రి, ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్ వెంకట్రావు, ప్రజాశక్తి సిబ్బంది, ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, ప్రజానాట్యమండలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.